# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట




## గ్రామీణ వికాస్..తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌గా మార్పు

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండల కేంద్రమైన జఫర్‌గడ్‌లో ఉన్న ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాక్ బ్యాంక్ ఇక నుంచి తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌గా మార్పుచెందనున్నట్లు బ్యాంక్ మేనేజర్ పి స్రవంతి తెలిపారు. మండల కేంద్రంలో గురువారం విలేకరులతో ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఒక రాష్ట్రానికి ఒక గ్రామీణ బ్యాంక్ ఉండాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని దీనికి అనుగుణంగా తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌గా మార్పుచేయడం జరుగుతుందన్నారు. కొత్త సంవత్సరం 2025, జనవరి 1వ తేదీ నుంచి ఈ సేవలు అందుబాటులోకి రానున్నాయన్నారు. ఈనెల 28 నుంచి 31వరకు అన్ని శాఖలలో బ్యాంకింగ్ సేవలు, ఆన్‌లైన్ లావాదేవీలు, యూపీఐ, పేటీఎం, మొబైల్ బ్యాంకింగ్, తదితర సేవలు అందుబాటులో ఉండవని కావున ఖాతాదారులు ముందుగానే ఆర్థిక లావాదేవీలు చేసుకోవాలన్నారు.



## సజావుగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియ

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గురువారం ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా నిర్వహిస్తున్న మొబైల్ యాప్ సర్వే ప్రక్రియను గురువారం జిల్లాలోని రఘునాథపల్లి మండలంలోని నిడిగొండ, శ్రీమన్నారాయణపురం గ్రామ పంచాయితిలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి పరిశీలించారు. కలెక్టర్ స్వయంగా దరఖాస్తు దారుల ఇళ్లను సందర్శించి, వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఆ వివరాలను సేకరించి, ఆన్‌లైన్‌లో అత్యంత జాగ్రత్తగా నమోదు చేయాలన్నారు. ప్రతి గ్రామ పంచాయితికి పంచాయితి కార్యదర్శి సర్వేయర్‌గా నియమించడం జరిగిందని, సర్వే ప్రక్రియను వేగవంతంగా పూర్తయ్యేందుకు ఇందిరమ్మ కమిటీ సభ్యులు కూడా సహకరించవచ్చన్నారు. అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## నేటి నుండి బేస్‌బాల్ పోటీలు

**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి :** ఈనెల 13,14,15 తేదీల్లో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్‌టిఆర్ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి బేస్‌బాల్ సీనియర్స్ ఛాపింయన్‌షిప్ పోటీలు విజయవంతం చేయాలని అసోసియేషన్ జిల్లా సెక్రటరి కె.ప్రభాకర్ కోరారు. స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లాలోని ఫిజికల్ డైరెక్టర్లతో ఏర్పాటుచేసిన క్రీడల నిర్వహణ కోఆర్డినేష్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్రీడల విజయవంతానికి వివిధ కమిటిలు ఏర్పాటుచేసినట్లు ఆయా కమిటీల బాధ్యులు క్రీడా పోటీలు విజయవంతం చేయాలనికి కృషిచేసి జిల్లాకు పేరు తీసుకురావాలన్నారు. వివిధ జిల్లాల నుంచి వచ్చే క్రీడాకారులకు జిల్లా నుంచి ఆతిథ్యం ఇస్తున్న నేపథ్యంలో కమిటీ బాధ్యులు రాష్ట్ర బేస్‌బాల్ క్రీడలను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు పుప్పాల సంజీవరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కోశాధికారి టి.పద్మ, అసోసియేషన్ బాధ్యులు ఆవారి శ్రీనివాస్, జిల్లాలోని పలు పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

# నత్తనడకన రహదారి విస్తరణ పనులు

**ప్రజాపక్షం/హుస్నాబాద్:** ఎల్కతుర్తినుండి సిద్దిపేట వరకు చేపట్టిన జాతీయ రహదారి విస్తరణ పనులు నత్తన నడకన సాగుతుండటంతో దుమ్మ ధూలితో పట్టణంలోని వ్యాపారస్తులు,బాటసారుల, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇంతవరకు గుత్తేదారులకు ఏమాత్ర ం చలనం లేకుండ నిధానంగా పనులు చేస్తున్నారని వెంటనే యుద్ధ ప్రాతిపాదికన పనుల పూర్తి చేకుంటే అందోళన చేపదుతామని బిఅర్ ఎస్ అధికారప్రతినిధి ఐలేని మల్లికార్జున్ రెడ్డి హెచ్చరించారు. గురువారం అయన హుస్నాబాద్ పట్టణంలో విలేకరులతో మాట్లాడుతూ జాతీయ రహదారి విస్తరణ పనుల చేపట్టి దాదాపు ఏడాది కావస్తున్న గుత్తేదారు పట్టణంలోని పనుల వేగవంతం చేయడంలేదని వారి నిర్లక్ష్యంతో పట్టణంలోని వ్యాపారస్తులు,వాహనదారులు ,బాటసారులు కంకరతేలిన రోడ్డుపై వాహనాలు అదుపు తప్పుచున్నాయన్నారు. గత 15 రోజలు క్రితం రోడ్డు ఒక వైపు సగం పని చేసి మరోప్రక్కపనులు చేయకపోవడంతో పత్తిలోడు వెళ్తున్న ట్రాక్టర్ అదపు తప్పి నడి రోడ్డుపై బోత్తపడి సంఘటనలో తృటిలో ప్రమాదం తప్పి ద్విచక్రవాహదారులు ఇద్దరు ప్రాణపాయం నుండి బైటపడ్డారని అన్నారు. గత రెందు రోజుక్రితం కంకరతో కారు అదుపు తప్పి రోడ్డు ప్రక్కకు దూసుకుపోయినబోల్తపడిన ప్రమాదంలో ఓ బాలుడి ప్రాణం పోయిందన్నారు. రోడ్డు విస్తరణ పనులపై స్తానిక ఎమ్మెల్యే తెలంగాణ రవాణమరియు బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభకర్‌గౌడు,మున్సిపల్ చైర్‌పర్సన్ అకుల రజితవెంకన్నకూడ రహదారి పనుల పై గుత్తేదారులు మరియు ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి రహదారి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అదేశించినా వారిలో చలనం లేకపోవడం విడ్డురంగా ఉందని అగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా పట్టణంలోని మల్లెచెట్టు చౌరస్తా,ప్రభకర్‌రావు , అంభేడ్కర్‌లల్లో చౌరస్తాల్లో మోరిలు సగం సగం చేసి విడిచి పెట్టడం వల్ల అక్కడ మురుగు నీటినిల్వ వల్ల దురువాస భరింలేక వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బంది పదుతున్నారని అన్నారు. ఇప్పటికైన పనులను వేగవంతం చేసి ప్రమాదాలు జరగకుండ జాగ్రత్తపడి పనులను వెంటనే పూర్తి చేయాలని లేకుంటే బిఅర్ ఎస్ నుండి అందోళన చేపదుతామని ఐలేని మల్లికార్జున్‌రెడ్డి హెచ్చరించారు.



## నిబంధనలకు విరుద్ధంగా మందులు విక్రయించొద్దు

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** మెడికల్ షాప్ యజమానులు నిబంధనలకు విరుద్ధంగా మందులు అమ్మితే కఠిన చర్యలు తప్పవని జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ పి.పావని హెచ్చరించారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో వివిధ మెడికల్ షాపులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జిల్లా కేంద్రంలో ఉన్న మెడికల్ షాపులు నిబంధనల మేరకే విక్రయాలు చేపట్టాలని నిబంధనలకు విరుద్ధంగా డ్రగ్స్ అమ్మితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా కేంద్రంలో ఔషధ నియంత్రణ శాఖ అధికారి తనిఖీ చేస్తూ విల్ బుక్స్, హెచ్ రిజిస్టర్ మెయింటెన్ చేయాలని ఆమె సూచించారు.



# ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన తప్పనిసరి

**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం లోని అలంఖానిపేట గ్రామ పంచాయతీ ఆవరణంలో గురువారం శ్రీ ధరణి స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ కల్లెపు శోభారాణి ఆధ్వర్యంలో రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా సహకారంతో స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలకు, రైతులకు, వ్యాపారులకు, యువకులకు, విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యూనియన్ బ్యాంక్, లీడ్ బ్యాంక్ ఎఫ్ఎల్‌సి వరంగల్ జిల్లా కౌన్సిలర్ భాస్కర చారి, మాట్లాడుతూ అందరు ఆర్థిక అక్షరాస్యత పైన పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, సామాజిక భద్రత పథకాలైన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన, అలాగే ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, సిబిల్ స్కోర్, సుకన్య సమృద్ధి యోజన, పి.ఎం.ఇ.జి.పి, ఎన్.బి.ఎఫ్.సి, ఫిక్సిడ్ /టర్మ్, డిపాసిట్ అకౌంట్స్, రిక్యూరింగ్ డిపాజిట్ అకౌంట్, కరెంట్ అకౌంట్స్, బి. ఎస్.బి.డి, టాక్స్ లిబిలిటీ ఆఫ్ ఎఫ్డి /ఆర్డి ఆకౌంట్స్, అకౌంట్ ఓపెనింగ్ అండ్ హౌ టూ డూ ట్రాన్సక్షన్స్, కే. వై. సి, నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, ఇవాల్లెట్స్, యూ.పి.ఐ/ యూ.ఎస్.ఎస్.డి.,/ఎ.ఇ.పి.ఎస్, లాకర్ సౌకర్యం, లోన్ ఫసిలిటీ, గవర్నమెంట్ స్కిమ్స్, సబ్సిడీ, గ్రీవెన్సీ రిడ్రస్స, ఆర్.బి ఐ.ఒ.ఎస్, 2021, పేమెంట్స్ అండ్ సెటిల్మెంట్స్ ఇన్ ఇండియా, ఎన్.ఇ.ఎఫ్.టి, ఆర్.టి.జి.ఎస్, ఐ.ఎం.పి.ఎస్, బి.బి.పి.ఎస్, ఎన్.ఇ.టి.సి ఫాస్ట్ టాగ్ పథకాల పైన పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. అనంతరం ఐ.ఓ.బి. బ్యాంక్ ఆర్.డి.ఓ. రమేష్ చైర్మన్ శోభారాణి లు మాట్లాడుతు సైబర్ మోసాల పట్ల ఖాతాదారులందరు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ శాఖ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1930 గుర్తుపెట్టుకోవాలని, డబ్బు సంపాదించుకోవడం ఎంత ముఖ్యమో, దాచుకోవడం ఎంత ముఖ్యమో, కాపాడుకోవడం కూడా అంతే ముఖ్యమని వారు అన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శి మధు, మాజీ వైస్ ఎం.పి.పి. కర్పూరపు శ్రీనివాస్, సంస్థ ఫీల్డ్ కో"ఆర్డినేటర్ ఈదునూరి రమేష్, ప్రాజెక్ట్ కోర్డినేటర్.ముబీన్ ఖాన్, మహిళా సంఘ ప్రతినిధులు వి.ఓ.లు అనిత, సావిత్రి, సి.ఎ.లు రవీందర్, రంజిత్ సంస్థ ఫీల్డ్ అఫీసర్స్ సౌజన్య, కీర్తన, కళాకారులు సాంబరాజు, రాజేందర్, స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలు, రైతులు, యువకులు, వ్యాపారులు బ్యాంక్ ఖాతా దారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# అక్రమ వెంచర్‌పై చర్యలు శూన్యం

**ప్రజాపక్షం/వర్ధన్నపేట:** వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద, కాట్రియాలాలో అక్రమంగా నిర్మించిన వెంచర్ పై అధికారులు చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం చేస్తుండటం పై పలు అనుమానాలకు తవిస్తుంది. అక్రమ లే అవుట్ నిర్వాహకులకు ఇబ్బంది కలగకుండా రక్షణగా నిలుస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అనుమతులు లేకుండా వెంచర్ నిర్మాణం జరుగుతున్న అధికారుల దృష్టికి తీసుకెళ్లినా నోటీసులు అందించాము అంటూ రోజులు గడిపేయడం గమనార్హం. అక్రమ వెంచర్ పై ఇప్పటికే అధికారులకు పలువురు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడం గమనార్హం. నాలా కన్వర్షన్ ఫీజు, పంచాయతీకి 10 శాతం భూమి ఎగ్గొట్టేందుకు రియల్టర్లు కొత్త దారులు వెతుకుతున్నారు. పర్మిషన్ లేకుండా సాగు భూములను ప్లాట్లుగా మార్చడమే కాకుండా, వాటిని గజాల లెక్కన అమ్ముతూ గుంటల లెక్కన రిజిస్ట్రేషన్లు చేస్తూ అమ్మకాలు జరిపారు. ఇదంతా ఆఫీసర్లకు తెలిసినా తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. మామూళ్ల మత్తులోనే పట్టించుకోవడం లేదన్న విమర్శలు గట్టిగా వినిపిస్తున్నాయి.

**అనుమతులు లేని వెంచర్**

అనుమతిలేని వెంచర్ పై చర్యలు తీసుకుంటామని చెప్పిన పంచాయతీ అధికారి నోటీసులు కూడా జారీ చేసినట్లుగా వెల్లడిస్తున్నారు. దాదాపుగా రెండు మూడు యేండ్లు గడుస్తున్నా అధికారుల చర్యలు మాత్రం కానరాక పోవడం అనుమానాలకు తావిస్తోంది. మరో వైపు ప్లాట్ల అమ్మకాలకు రియల్టర్ ప్రయత్నాలు సాగిస్తుండం. చర్యలు తీసుకుంటాం అక్రమ వెంచర్ నిర్మాణం విషయంపై కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లగా చర్యలు తీసు కుంటామని వెల్లడించారు. అక్రమ వెంచర్ చేస్తున్న యజమానులకు ఒక్కసారి నోటీసులు జారీ చేశామన్నారు. చర్యలు తీసుకున్నారా? అని, కార్యదర్శిని వివరణ కోరగా మొత్తం 5వెంచర్ లు ఉన్నాయని అందులో ఒకటి పర్మిషన్ ఉందని, నాలు వెంచర్ లకు ఎలాంటి పర్మిషన్ లేదని తెలిపారు. ఇట్టి విషయం ఉన్నత అధికారుల దృష్టికి తీసుకు వెళ్లానని అన్నారు. ఐనా ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం గమనార్హం. మండల ఏం పీ ఓను ధనలక్ష్మి ని వివరణ కోరగా తాను వర్ధన్నపేట లో సుమారు 4 సంవత్సరాల నుండి విధులు నిర్వహించడం జరుగుతుందని ఇప్పటి వరకు అక్రమ వెంచర్ లు తమ దృష్టికి రాలేదని, ఒక్కసారి మాత్రం నోటీసులు అందించమని వివరించారు. అక్రమ వెంచర్లు మొత్తనికి ఎవరికి సంబంధం లేదని చేతులు దులుపేసుకుంటూ దాటావేసే ధోరణిలో సమాదానాలు చెపుతున్నారు. ఇప్పటికైనా ఉన్నంత అధికారులు చర్యలు తీసుకుంటారో లేదో చూడాలి.



## బిసి బహుజన సంక్షేమ సంఘం అధ్యక్షునిగా కటకం విజయ్‌కుమార్

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** తెలంగాణ బీసీ బహుజన సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షునిగా వరంగల్ కొత్తవాడకు చెందిన కటకం విజయ్‌కుమార్ పద్మశాలిని నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు ప్రతాపగిరి విజయ్‌కుమార్ తెలిపారు. బీసీలకు రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా చేస్తున్న పోరాటాల్లో భాగంగా చురుకుగా తమ కుల సంఘంలో బీసీ కుల సంఘాల్లో ఉన్న వారిని కులాలకు అతీతంగా చైతన్య పరుస్తూ హక్కుల సాధన కోసం తన వంతు కృషి చేస్తున్న విజయ్‌కుమార్‌ని గుర్తిస్తూ ఈ పదవి కల్పించినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా కటకం విజయ్‌కుమార్ మాట్లాడుతూ.. నాపై నమ్మకంతో రాష్ట్ర పదవి ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షుడు ప్రతాపగిరి విజయ్‌కుమార్, తెలంగాణ కుమ్మరి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆకారపు మోహన్, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బోనగాని యాదగిరి గౌడ్, తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పల్లెపు సమ్మయ్య, తెలంగాణ రజక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నూతనకంటి ఆనందంకు కృతజ్ఞతలు తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి సేను రాజేష్ పరామర్శ

**ప్రజాపక్షం/దంతాలపల్లి:**మండల కేంద్రానికి చెందిన దర్గనాల ముత్తమ్మ(75)గురువారం అనారోగ్య కారణంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని సామాజిక విద్యావేత్త సేను రాజేష్ పరామర్శించారు.

అనంతరం మృతి దేహానికి పులమాలవేసి నివాళులర్పించి,వారి కుటుంభానికి ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భం గా ఆయన మాట్లడుతు ముత్తమ్మ మరణం చాల బాధాకరం వారి ఆత్మకు శాంతి చేకురాలనివారి కుటుంబానికి,బంధు మిత్రులకు ప్రగాడ సానుభూతిని తెలుపుతున్నానని అన్నారు. వారి వేంటా ఉమేష్, మదార్ సాబ్,శ్రీనివాస్,తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల విషయంలో మోసపోవద్దు

### కొమ్మినేని సతీష్

**ప్రజాపక్షం/దంతాలపల్లి:**కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారు విషయంలో దళారులను నమ్మి మోసపోవద్దని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మినేని సతీష్ అన్నారు.

గురువారం దాట్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యాక్షుడు గుండాల అయిలయ్య అధ్యాక్షతన ఏర్పటు చేసిన సమావేశంలో కొమ్మినేని సతిష్ మాట్లడుతు ఇంధిరమ్మ ఇండ్లు అర్హులై ఉన్న వారందరు గ్రామ కార్యదర్శి నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల యాప్ ధ్వారా తమ వివరాలను నమోదు చేసుకోవాలన్నారు.

ఎలాంటి మద్యవర్తులను నమ్మీ మోసపోవద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యాక్షుడు గుండాల అయిలయ్య, ఉపాధ్యాక్షుడు వీరన్న, యుత్ అధ్యాక్షుడు చిట్యాల యాకంబ్రం, మద్ది శ్రీను, పోడిశెట్టి వెంకట నారాయణ, కోడి శ్రీను, నరేష్, సతీష్, సురేష్, యకన్న,తదితరులు పాల్గోన్నారు.

## ఎంపిఓ తీరుపై దళిత సంఘాల నాయకుల నిరసన



**ప్రజాపక్షం/నల్లబెల్లి :** గ్రామ పంచాయతి సమస్యల తీరుపై మాట్లాడినందుకు సమాధానం చెప్పకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎంపిఓ తీరుపై దళిత సంఘాల ఆధ్వర్యంలో ఎంపిడిఓ కార్యాలయం ముందు శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు . ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు బొట్ల నరేష్ మాట్లాడుతూ 2018 పంచాయతీరాజ్ చట్టం ప్రకారం కారోబార్ వ్యవస్థను రద్దు చేస్తు మల్టిపర్పస్ వర్కర్లను నియమించిందని తెలిపారు . గ్రామ పంచాయతి పరిధిలో పని చేస్తున్న వారందరు యూనిఫామ్ ధరించి విధులు నిర్వహించాలనే నిబంధన ఉన్నప్పటికి కొంత మంది వ్యక్తులు పాటించడం లేదన్నారు . ఇట్టి విషయంపై ఎంపిఓ దృష్టికి తీసుకెళ్ళిన పట్టించుకోవడం లేదని గ్రామ పంచాయతిలో పని చేస్తున్న సిబ్బంది సమస్యలపై మాట్లాడేదుకు వెళ్ళితే సమయం లేదంటు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూన్నారని చెప్పారు . ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మాజీ ఎంపిటిసి జన్ను జయరావు ,దళిత విధ్యావంతుల వేధిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య ,వికలాంగుల సంఘం బాధ్యులు పులి రమేష్ ,సుమన్ ,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు .

## నర్సంపేటలో 10వ దివ్య పడిపూజ పుష్పాభిషేకం

**ప్రజాపక్షం /నర్సంపేట :** నర్సంపేట పట్టణము నందు ఈరోజు 12 డిసెంబర్ 2024 గురువారం రోజున శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయంలో అయ్యప్ప సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆధ్వర్యంలో దివ్య పడిపూజ మహోత్సవంలో అర్చకులు దేవిష్ మిశ్రా పూజా నిర్వహణలో పడిపూజ దాతలుగా తక్కళ్ళపెల్లి లక్ష్మీ చలపతిరావు, యుగంధర్ శ్రీలత, శ్రీనివాస్ రావు భవాని,గోపికృష్ణ రాధాకృష్ణ, ఆగ్రో ఇండస్ట్రీస్ ,స్వర్ణకారుల సంఘం నర్సంపేట బెజ్జంకి రవీందర్, పబ్బా శ్రీనివాస్ సృజన, శివరాత్రి శ్రీనివాస్, ఉషారాణి, వనమాల వెంకటేశ్వర్లు ,జ్ఞానేశ్వరి, అంకాల శ్రీధర్ ,అనురాధ లు ఆలయం అధ్యక్షులు సైఫా సురేష్ లు నూతన వస్త్రాలు ధరించి స్వామివారి అభిషేకంలో పాల్గొన్నారు. అర్చకులు, గురు స్వాములు 18 మెట్ల పదునెట్టాంబడి ముందు కలశం పూజ ,గణపతి పూజ, జ్యోతి ప్రజ్వలన గావిస్తూ 18 కలుశాలపై గంగా ,పసుపు, కుంకుమ, పువ్వులు, హారతి చేతులతో స్వామి వారికి తాంత్రియ పద్ధతిలో పూజలు నిర్వహించారు. పట్టికలుశాలలో గంగాజలం స్వామివారి విగ్రహంపై అభిషేకం చేస్తూ తేనె, పాలు, పెరుగు, చక్కెర ,విభూది, చందనం అభిషేకాలతో పూజలు పూర్తి చేయగా నైవేద్యం శిరస్సై ధరించి స్వామివారికి సమర్పించగా మాలధరించిన స్వాములకు భక్తులకు మహానదన ప్రసాదం వితరణ చేశారు.

ఈ కర్యక్రమంలో కమీటి ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా, మాదారపు చంద్రశేఖరం ,శ్రీరాం ఈశ్వరయ్య, దేవనూరి అంజయ్య గుప్తా, ఇరుకుల్ల వీరలింగం, దోమకుంట్ల సదానందం, కోమండ్ల భూపాల్ రా ,ఇరుకు కోటేశ్వరరావు ,చెక్కిలం కృష్ణమూర్తి, అనంతుల రాము, బండారి పల్లి చెంచారావు, శ్రీరాముల శంకరయ్య, ఆలయ కమిటీ బృందం గురుస్వాములు అర్చకులు గుమస్తా దేశి రాము,శ్రీధర్,మర్రి రాజు తదితరులు పాల్గొన్నారు.

## కష్టజీవుల కడలి తరంగం కామ్రేడ్ సోమ రాజన్న



**ప్రజాపక్షం / వరంగల్ ప్రతినిధి :** దోపిడీ అవినీతి పాలకులు పోయి కష్టజీవుల రాజ్యం రావాలని నిరంతరం పరితపించి తుది వరకు ఎర్ర జెండా పట్టుకుని పోరాడిన యోధుడు సోమ రాజన్న అని ఆయన ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఎంసిపిఐ(యు) జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్ పిలుపునిచ్చారు. ఎంసిపిఐ(యు) నగర కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ ఓంకార్ లో పీడిత తాడిత ప్రజల ఉద్యమ నాయకుడు సోమరాజన్న పదవ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీతికి నిజాయితీకి సిద్ధాంతాన్ని కట్టుబడి పనిచేసిన గొప్ప మార్క్సిస్టు నాయకుడు సోమ రాజన్న అని మద్ది కాయల ఓంకార్ అడుగుజాడల్లో అనేక ఆటుపోట్లను ఎదుర్కొని పార్టీ కోసం ప్రజల కోసం నిక్కచ్చిగా పనిచేసే తన జీవితాన్ని సర్వస్వం త్యాగం చేసిన యోధుడు సోమ రాజన్న అని ఆయన ఆశయాలను సాధించడం అంటే శ్రమజీవుల హక్కుల కోసం పోరాటమేనని అందుకోసం కార్యకర్తలు నిరంతర కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఐతం నాగేష్ అప్పసపురి నర్సయ్య మాలి ప్రభాకర్ విజయేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సర్వే ప్రారంభం

**ప్రజాపక్షం/ వేలేరు :** వేలేరు మండలంలోని వివిధ గ్రామాలలో వివిధ గ్రామాల స్పెషల్ ఆఫీసర్లు,ఇందిరమ్మ కమిటీ సభ్యులచే గురువారం సర్వేప్రారంభంకాగా మండలకేంద్రంలో ఎంపిఓ విమల ఆధ్వర్యంలో ఎంఆర్ఓ కోమి,గ్రామస్పెషల్ ఆఫీసర్లు,ఇందిరమ్మ ఇండ్లకమిటీ సభ్యులచే సర్వేప్రారంభించారు ఈసందర్భంగా ఎంపిఓ,ఎంఆర్ఓ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలనలో ప్రజలు అందించిన దరఖాస్తుల జాబితా ఆధారంగా ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరిస్తున్నామని ఇందిరమ్మ ఇండ్లపథకం కోసం ప్రత్యేకంగా రూపొందించిన మొబైల్‌యాప్‌లో వివరాలను పొందుపరుస్తున్నామనిఅన్నారు తొలివిడుతలో ఖాలీస్థలంఉండి అద్దె ఇండ్లలో నివాసం ఉంటున్న పేదలకు ఇండ్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పిస్తుందని తెలిపారు.ఎంఆర్ఓ కోమి,ఎంపిఓ విమల,కమిటీ సభ్యులు విజయపురి మల్లికార్జున్,బిల్ల యాదగిరి,గ్రామ కార్యదర్శి రవికుమార్ కమిటీసభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## గూడూరు గ్రామాన్ని ఆదర్శంగా నిలపాలి

**ప్రజాపక్షం/ కమలాపూర్:** మండలంలోని గూడూరు గ్రామాన్ని యువత విద్యతో పాటు క్రీడలలో రాణించి ఆదర్శ గ్రామంగా నిలపాలని మాజీ గ్రామ సర్పంచ్ అంకతి సాంబయ్య విజ్ఞప్తి చేశారు. మాజీ ఎంపిటిసి లక్ష్మి రవీందర్, మాజీ ఉప సర్పంచ్ పాక కుమారస్వామి సహకారంతో గూడూరు గ్రామ వాలీబాల్ ప్లేయర్స్ కి, సభ్యులకు, స్పోర్ట్స్ టీ షర్ట్స్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... గ్రామం అభివృద్ధి యువత చేతిలోనే ఉందని, అందుకు ప్రతి యువకుడు సత్ప్రవర్తనతో ఉంటూ భవిష్యత్తులో ఉన్నతమైన స్థాయికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో నరిగే రాజు, అఖిల్, పున్నం, నాగరాజ్, వరుణ్, తిరుపతి, వాలీబాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## సందీప్ కుటుంబాన్ని పరామర్శించిన ఝాన్సిరెడ్డి

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని కోలుకొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు బాషపల్లి సందీప్ ఇటీవల మృతిచెందగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సిరెడ్డి ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడం జరిగింది.



వారి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఉప్పల సురేష్ బాబు, ధర్మారెడ్డి, ఓడపెల్లి రవి, దామెర పెద్దులు, కొడకండ్ల మార్కెట్ కమిటీ డైరెక్టర్ నల్ల సత్యనారాయణ, భూమండ్ల కుమారస్వామి, నాయని యాదగిరి, దావేర అనిల్, యాకస్వామి, మండల నాయకులున్నారు.

## భూలక్ష్మి అమ్మవారి ఆశీస్సులు ఉండాలి

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** భూలక్ష్మి అమ్మవార్ల కరుణాకటాక్షాలు తో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆకాంక్షించారు. భూపాలపల్లి మండలం చికెన్ పల్లి గ్రామంలో అత్యంత వైభవంగా భూలక్ష్మీ (బొడ్రాయి) విగ్రహ ప్రతిష్ట కార్యక్రమ మహోత్సవం అత్యంత వైభవంగా సాగుతోంది. కాగా, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కాంగ్రెస్ నేతలతో కలిసి పాల్గొని, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే గ్రామస్తుల నుద్దేశించి మాట్లాడుతూ, భూలక్ష్మీ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ, సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. చికెన్ పల్లి గ్రామంలో బొడ్రాయి విగ్రహ ప్రతిష్ట కు తన వంతుగా సహకారం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆటలు మానసిక ఉల్లాసానికి దోహదం

**ప్రజాపక్షం/వర్ధన్నపేట:** ఆటలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపాడుతాయని మండల ప్రత్యేక అధికారి ఏడీ వెటర్నేటి వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని ఇల్లంద గ్రామంలో జరుగుతున్న సీఎంకప్ క్రీడలను గురువారం ఆమె పర్యవేక్షించిన అనంతరం క్రీడాకాకారులను పరిచయ కార్యక్రమం చేసుకున్నారు.



అనంతరం వారు మాట్లాడుతూ, చదువుతో పాటు ఆటలు అవసరమన్నారు.ఆటలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపాడుతాయి. సీఎం కప్ క్రీడల విజేతలకు బహుమతులను అందజేశామన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు విద్యార్థులకు బహుమతులు, టీ షర్ట్లు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వెంకటరమణ, పాక్స్ చైర్మెన్ రాజేష్ ఖన్నా, ప్రముఖులు, దాతలు అంబిడి రాజిరెడ్డి, ఎద్దు సత్యరాయణ, పోశాల వెంకటేశ్వర్లు, ఎరుగొండ వేణుగోపాల్, పెంచాల కుమారస్వామి, వజ్రోత్సవ కమిటీ సభ్యులు మోడెమ్ కుమారస్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించాలి

**ప్రజాపక్షం/దంతాలపల్లి:**సమస్యల పరిష్కారం కోరుతు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గురువారం మండలకేంద్రంలో ఇంటింటి సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండలాధ్యాక్షులు బండి శ్రీనివాస్ మాట్లడుతు సర్వేకోరకు వచ్చిన బృంధానికి గ్రామ ప్రజలు సమస్యలను విన్నవించారన్నారు. సర్వేలో వచ్చిన సమస్యలను అధికారులు,ప్రభుత్వం పరిష్కారించకుంటే సిపిఎం పార్టి ఆధ్వర్యంలో పెద్దెతున పోరాటలు చేస్తామన్నారు. గ్రామంలో ఉపాధి హామీ కులీల పెండిగ్ బిల్లులు, ఇవ్వడంలేదని,అర్హులైన వారికి ఇండ్ల, ఇంటి స్థలలు, కేటాయించాలని,మహాలక్ష్మి పథకం ప్రతి మహిళకు అందించాలని,పలు సమస్యలు తమదృష్టికి వచ్చినట్లు వారు తెలిపారు. అనంతరం గ్రామాసి సైదమ్మ మాట్లాడుతు మండలకేంద్రం అన్న పేరు తప్ప పారిశుధ్యం పనులతో పాటు అయ పనులను మాత్రం పటించుకోనే వారు కరువాయరాన్నారు. ఈ సమస్యలు తక్షణమే పరిష్కరించకుంటే పెద్ద ఎతున ఉద్యమాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కర్యవర్గ సభ్యులు గునిగంటి మోహన్, సిఐటియు మండలాధ్యాక్షులు కారపాటి వేంకన్న, యాకన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసేంతవరకు బిఆర్ఎస్ పోరాటం

**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** సిఎం రేవంత్‌రెడ్డి గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధికారంలోకి రాగానే వెనువెంటనే చాయ్ తాగినంత సేపట్లో సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలు తీరుస్తానని స్పష్టమైనహామీనిచ్చారని..అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన ఎందుకు సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించలేదని మాజీ మంత్రి హరీష్‌రావు ప్రశ్నించారు. కెసిఆర్‌ను గద్దెదించేందుకు సమగ్ర శిక్ష ఉద్యోగులు గంట ఎక్కువ పనిచేయాలని అప్పుడు రేవంత్‌రెడ్డి మిమ్ములను కోరిన విషయాన్ని గుర్తు చేశారు. అధికారంలోకి రాగానే నేలరోజుల్లో సెక్రటేరియట్‌లో కూర్చోని చాయ్ తాగుతూ సమస్య పరిష్కరించుకుందామన్నావు కాదా ? ఇంకా నెల కాలేదా అని హరీష్‌రావు ప్రశ్నించారు. సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుటు సమగ్ర శిక్ష ఉద్యోగుల రిలే నిరాహారదీక్షలో మాజీ మంత్రి హరీష్‌రావు పాల్గొని వారికి సంఘీభావం ప్రకటించారు. ఈసందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ మొదటి సంతకం రైతుల రుణమాఫీ చేస్తానని రైతులను మోసం చేశారన్నారు. నాలుగు కోట్ల ప్రజలను మోసం చేశారని, మూడు కోట్ల దేవుళ్లపై ఓట్టు పెట్టి వాళ్లను సైతం రేవంత్‌రెడ్డి మోసం చేశారని విమర్శించారు కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి ఏడాది పూర్తవుతున్న రైట్ టూ ఎడ్యుకేషన్ ఆక్టు ఎందుకు అమలు చేయటం లేదన్నారు. వరంగల్ ఏకశిల పార్కు వద్ద ధర్నా చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను రేగ్యులరైజ్ చేస్తానని హామీనిచ్చి ఎందుకు విస్మరించావన్నారు. నీవు చెప్పిన మాటలే మర్చిపోతున్నావని, నీవు ఇచ్చిన మాటను గుర్తు చేసేందుకు ఇందిరాపార్కు వద్ద ధర్నా చేస్తే అరెస్టు చేశావన్నారు. అసెంబ్లీ ముట్టడి చేస్తే అరెస్టు చేసి మహిళలను చూడకుండ పోలీస్‌స్టేషన్‌కు పెట్టావన్నారు. అసెంబ్లీ సమావేశాల ప్రారంభమయ్యే లోపు సమగ్ర శిశు ఉద్యోగులను పిలిచి వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఏడాది పాలనలో నీపేరు ఎనుమల రేవంత్‌రెడ్డి కాదు..ఎగవేతల రేవంత్‌రెడ్డి అంటే కేసు పెట్టావన్నారు. నీవు ఇచ్చిన హామీలుఅమలు చేసే వరకు ఎగవేతల రేవంత్‌రెడ్డి అని పిలుస్తా అనాను. ఒక్క కేసు కాదు లక్ష కేసులు పెట్టిన నీ పేరు ఎగవేతల రేవంత్‌రెడ్డినే అన్నారు. ప్రజల హామీలు మరిచి విజయోత్సవాలు జరుపుకోవటం సిగ్గుచేటన్నారు. పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్‌ను చిత్తుగా ఓడిద్దామని పిలుపునిచ్చారు. ఈనెల 16 నుండి అసెంబ్లీ సమావేశాలు జరుగనున్నాయని బిఆర్ఎస్ పార్టీ పక్షాన కాంగ్రెస్ పార్టీని మీ సమస్యలపై నిలదీస్తామన్నారు. సమగ్ర శిశు ఉద్యోగులు రెగ్యులరైజ్ చేసేవరకు బిఆర్ఎస్ పోరాటం చేస్తుందన్నారు.



* సమీకృత బాలుర వసతి గృహాన్ని అకస్మీక తనిఖీ చేసిన మాజీ మంత్రి హరీష్‌రావు

సిద్దిపేట జిల్లా కేంద్రంలోని బాలుర సమీకృతీ వసతిగృహాన్ని మాజీ మంత్రి హరీష్‌రావు గురువారం రాత్రి అకస్మీకంగా తనిఖీ చేశారు. విద్యార్థుల సమస్యలపై ఆరా తీశారు. విద్యార్థులతో కలసి భోజనం చేశారు. మెస్ చార్జీలు రాక అప్పులతో హస్టల్స్ నడుస్తున్నాయని మాజీ మంత్రి ముందు హస్టల్ వార్డెన్లు ఆవేదన వ్యక్తం చేశారు. మెస్‌చార్జీలు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు,ట్యూటర్ల వేతనాలురాక ఆరునెలలు అవుతుందన్నారు. ఈసందర్భంగా మాజీ మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ ఎస్సీ హాస్టల్‌లో గ్రీన్ చానల్‌లో పెట్టాం అని సిఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క గొప్పలు చెప్పుకుంటున్నారన్నారు. ఈ హాస్టల్‌కు 9.50 లక్షల బిల్లు పెండింగ్‌లో ఉందన్నారు. ఎస్సీ,ఎస్టీ బిసిలపై చిన్నచూపు తగదన్నారు. వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించాలని హరీష్‌రావు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు రాధకిషన్‌శర్మ, రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.

## యోగా గురువు శ్రీనివాస్‌కు సన్మానం



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** గీతా జయంతి సందర్భంగా శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మ ప్రచార పరిషత్ వారి ఆధ్వర్యంలో బుధవారం హనుమకొండ నక్కల గుట్టలోని ఎస్ఎంఆర్ స్కూల్లో ఏర్పాటు చేసిన భగవద్గీత శ్లోకాల పోటీలను పురస్కరించుకొని జరిగిన కార్యక్రమంలో ప్రముఖ యోగ గురువు పోశాల. శ్రీనివాస్ ని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ భగవద్గీత ప్రపంచ మానవాళి అనుసరించినట్లయితే మానసిక, శారీరక ప్రశాంతత కలుగుతుందని తద్వారా సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించవచ్చునని తెలియజేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలకి భగవద్గీత శ్లోకాలను నేర్పించడం ద్వారా ఉన్నతంగా ఎదుగుతారని, నవ సమాజ నిర్మాణానికి అది దోహదపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం కోఆర్డినేటర్ రామిరెడ్డి కృష్ణమూర్తి, SMR స్కూల్ చైర్మన్ ముక్తేశ్వర్, నాగిళ్ల. వేణు శర్మ, తండ. అశోక్, పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ మండల కో-ఆప్షన్ జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/గూడూరు:** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండి రహీం పాషా జన్మదిన వేడుకలు గూడూరు మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గూడూరు మండల ప్రధాన కార్యదర్శి నూకల సరేందర్, సీనియర్ నాయకులు కటార్సింగ్, టౌన్ అధ్యక్షులు చిదురు వంఎకన్న, మాజీ టౌన్ అధ్యక్షులు ఎందునూరి వెంకన్న, సొసైటి డైరెక్టర్ ఎడ్ల రమేష్, మండల ఉప సర్పంచ్ ఫోరం మాజీ అధ్యేఉలు వల్లపు నాగరాజు, టౌన్ ప్రధాన కార్యదర్శి శ్రీహరి గౌడ్ పాల్గొన్నారు.

## రెడ్‌క్రాస్ వైస్ చైర్మన్ వెంకట నారాయణగౌడ్ జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ పెద్ది వెంకట నారాయణ గౌడ్ పుట్టిన రోజు వేడుకలు హన్మకొండ రెడ్ క్రాస్ సొసైటీ కాన్ఫరెన్స్ హాల్ లో గురువారం రెడ్ క్రాస్ సిబ్బంది ఘనంగా నిర్వహించినారు.తొలుత రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్, పాలకవర్గసభ్యులు పుష్పగుచ్చం అందచేసి, శాలువాతో సన్మానించారు. అనంతరం రెడ్ క్రాస్ సిబ్బంది పుష్పగుచ్చం అందచేసి, శాలువాతో సన్మానించి కేక్ కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి మాట్లాడుతూ పెద్ది వెంకట నారాయణ గౌడ్ రైస్ మిల్లు యాజమనిగా ఉంటూ తన భార్య పేరు మీద స్వచ్ఛంద సంస్థ స్థాపించి మహిళలకు కుట్టు మిషన్లు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, పెన్నులు, బెంచీలు, ఆట వస్తువులు ఉచితముగా అందచేస్తూ సేవ చేసే కార్యక్రమాలలో ముందుంటారని అన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ రెడ్ క్రాస్ టైలర్ శిక్షణ కేంద్రంలో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు అందచేసినారు. అదేవిదంగా శిక్షణ పూర్తిచేసుకున్న మహిళల సమక్షం లో డ్రా పద్ధతి ద్వారా ముగ్గురికి రెడ్ క్రాస్ చైర్మన్, పాలకవర్గం ఉచితముగా కుట్టు మిషన్లు అందచేసినారు. ఈ కార్యక్రమ లో కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, వేణు గోపాల్, జయశ్రీ, టైలర్ ట్రైనర్ విజయ, రెడ్ క్రాస్ సిబ్బంది, టైలర్ నేర్చుకుంటున్న మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

**ప్రజాపక్షం/వేలేరు :** ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్నా రెండు ఇసుక ట్రాక్టర్లను బుధవారం పట్టుకోవడం జరిగిందని వేలేరు ఎస్సై అజ్మీర సురేష్ తెలిపారు ఈసంధర్భంగా సురేష్ మాట్లుతూ రోజువారి విధినిర్వహణలో బాగంగా కానిస్టేబుల్‌లు పెట్రోలింగ్ చేయుచున్నతరుణంలో ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లు తారస పడడంతో వాటిని పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

## తపస్ ధర్మాగ్రహ దీక్ష పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/నిజాంపేట్:** పిఆర్సి నీ వెంటనే ప్రకటించాలని, పెండింగ్ లో ఉన్న నాలుగు డిఏలను వెంటనే ప్రకటించాలని, 317 బాధితులకు స్థానికత ఆధారంగా వారి వారి జిల్లాలకు కేటాయించాలని కోరుతూ, నిజాంపేట మండల కేంద్రంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్‌టిపియూఎస్) జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు సుకన్య ఆధ్వర్యంలో ఈనెల 17న ఇందిరా పార్క్ లో జరిగే ధర్మాగ్రహ దీక్షలో పాల్గొనేందుకు ఉపాధ్యాయులందరూ తరలిరావాలని, కోరుతూ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఉమ్లా నాయక్, పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు మహేందర్, సంఘ నాయకులు రవీందర్ రెడ్డి, అర్జున్, వెంకటస్వామి, ఆలీ సుచరితరాణి తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల కేంద్రానికి చెందిన పున్న అగవ్వకు 60 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరంలా మారిందన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులకు సహకరించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకు మండల గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో

జిల్లా కార్యదర్శి పంజా మహేందర్, పట్టణ అధ్యక్షులు నసీరుద్దీన్, మాజీ సర్పంచ్ కొమ్మట సత్యనారాయణ, బాగా గౌడ్, పెద్దపైడి రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి సరిపడా పామాయిల్ సరఫరా



**ప్రజాపక్షం/గజ్వేల్:** భవిష్యత్తులో దేశ ప్రజలకు సరిపడే పామాయిల్ తెలంగాణ నుండే సరఫరా చేయనుండగా, ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు అధిక ప్రయోజనం ఉంటుందని గజ్వేల్ ఏడిఏ బాబు నాయక్, ఆయిల్ ఫడ్ ఇన్చార్జి అనిల్ కుమార్ పేర్కొన్నారు. గురువారం అహ్మదీపూర్ లో ఉద్యాన శాఖ, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ పంట సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించిన సందర్భంగా వారు మాట్లాడారు. దేశంలో కొరతను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఈ పంట సాగును ప్రోత్సహిస్తుండగా, పెద్ద ఎత్తున రైతులు ఆయిల్ ఫామ్ సాగు ప్రాధాన్యత గుర్తించి ముందుకు వస్తున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా యాజమాన్యపద్ధతులు, ఉద్యాన శాఖ అందించే రాయితీ వివరాలను అన్నదాతలు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగు చేపట్టడం ద్వారా రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గి నికర ఆదాయం పెరుగుతుందని చెప్పారు. మిగతా అన్ని రకాల పంటలతో పోలిస్తే పామాయిల్ పంట రైతులకు అనేక ప్రయోజనాలను చేకూర్చుతుందని అన్నారు. ఆయిల్ పంట పైన ఆసక్తి ఉన్న రైతులు దగ్గరలోని వ్యవసాయ విస్తరణ అధికారులు, మండల వ్యవసాయ అధికారి, ఆయిల్ ఫడ్ కంపెనీ ప్రతినిధులు, ఉద్యాన శాఖ అధికారులకు గాని సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. అయితే జిల్లాలో పెరిగిన భూగర్భ జలాలకు అనుగుణంగా రైతులు పామాయిల్ పంట సాగు చేసి ఆదాయం పొందాలని పేర్కొన్నారు. అలాగే ఆయిల్ పామ్ కంపెనీ తరపున అన్ని రకాల అవసరాలను రైతులకు ఎప్పటికప్పుడు అందుతుందని, గడిచిన సంవత్సరాలతో పోలిస్తే సాగు విస్తీర్ణం పెరిగిందని తెలిపారు. దేశ అవసరాలకు సరిపడా పామాయిల్ నూనెను తెలంగాణ రాష్ట్రం సరఫరా చేసే విధంగా ప్రణాళికలను రూపొందించి పటిష్టంగా అమలు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. మొదటి మూడు ఏండ్ల వరకు అంతర పంటల సాగుతో ఆదాయం సమకూరుతుందని, పామాయిల్ పంటలో ఎటువంటి చీడపీడల బెడద ఉండకపోవడం, రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గడం, దిగుబడితో అధిక ఆదాయం పొందడం, ఖచ్చితమైన మార్కెట్ సదుపాయం ఉండడం ప్రయోజనం కలుగుతుండగా, పక్కా నీటి వ్యవస్థ కలిగిన రైతులు ఆయిల్ ఫామ్ సాగు వైపు ఆసక్తి చూపాలని చెప్పారు. అలాగే ఉద్యాన శాఖ ద్వారా మొక్కలు, డ్రిప్పు పరికరాలకు మరియు నాలుగు సంవత్సరాల యాజమాన్యానికి రాయితీ లభిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏఓ నాగరాజు, క్లస్టర్ ఏఈఓ అనూష, రాంచంద్రా రెడ్డి, రాజిరెడ్డి, రాంరెడ్డి, ముంత్యరెడ్డి, నరేష్, గణేష్ పాల్గొన్నారు.

## ఐఓబి బ్యాంకును సందర్శించిన జిల్లా వ్యవసాయ అధికారి



**ప్రజాపక్షం/నెక్కొండ :** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం ఐఓబి బ్యాంకును జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ గురువారం సందర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ ఐఓబి బ్యాంక్ పరిధిలో 1477 మంది రైతులకు గాను 10 కోట్ల 90 లక్షల రూపాయలు కావాల్సి ఉంది. అయితే నేటి వరకు 506 మంది రైతులకు 3 కోట్ల 69 లక్షల మాత్రమే పంట రుణమాఫీ జరిగాయని, ఇంకా వివిధ సాంకేతిక కారణాలతో 971 మంది రైతులకు రుణమాఫీ అందలేదని, ఈ రైతుల పూర్తి వివరాలు సాంకేతిక లోపాలను సరిచేసి బ్యాంకు అధికారులు, వ్యవసాయ అధికారులు, సంయుక్తంగా ప్రభుత్వానికి పంపించామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, మండల వ్యవసాయ అధికారి నాగరాజు, ఏఈఓ రఘుపతి, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ కేసులను కొట్టివేయాలి

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.ఎ రెహమాన్

**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:** లగచర్ల రైతులపై పెట్టిన అక్రమ కేసులను కొట్టివేయాలని వారిని భేషరుత్తగా జైలు నుండి విడుదల చేయాలని హిర్యానాయక్ కు మెరుగైన వైద్యం అందించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.ఎ రెహమాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లగచర్ల లో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న బలవంతపు భూసేకరణను అడ్డుకున్న రైతులపై అక్రమ కేసులను బనాయించి జైల్లో పెట్టి దాదాపు రెండు నెలలు కావస్తున్న లగచర్ల రైతులకు బెయిల్ మంజూరు చేయకపోవడం విచారకరమన్నారు. కుటుంబ సభ్యులతో దూరం పెట్టడంతోనే వారు అనారోగ్యానికి గురువుతున్నారన్నారు. ఈర్యనాయక్, అనే రైతు గుండెపోటు రావడం దీనికి నిదర్శనమన్నారు. ఈర్యానాయక్, కు మెరుగైన వైద్యం అందించాలన్నారు. మార్కెట్ ధర ప్రకారం న్యాయం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

## సాగుపై అవగాహన

**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:** జహీరాబాద్ సమీపంలోని రంజోల్ రైతు వేదిక భవనంలో అల్లం ,ఆలుగడ్డ పంటలలో సమగ్ర యాజమాన్య పద్ధతులపై ఏరువాక కేంద్రం సంగుపేట శాస్త్ర వేత్తల ఆద్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఏరువాక కేంద్రం శాస్త్ర వేత్త రాహుల్ విశ్వకర్మ, రైతులకు అల్లంలో మట్టి ఎగద్రోసి పద్దతి (ఎర్తంగి అఫ్ ) వలన దుంపను సూర్యరశ్మి, నుండి కాపాడటమే కాక గాలి ,నీరు ప్రసరణ సక్రమంగా అంది దుంప బాగా అభివృద్ధి చెందుతుందన్నారు. మరో శాస్త్రవేత్త సరిత అలుగడ్డ పంటలో సమగ్ర యాజమాన్యం అనగా నీటి పారుదల ,ఎరువుల అవశ్యకత ,చీడపీడల యాజమాన్య పద్దతులు రైతులకు తెలియజేశారు. ముఖ్యంగా ఆలుగడ్డ పంటలో ఎక్కువగా నష్టపరిచే దుంప తొలుచు పురుగు యాజమాన్యం , నివారణ, చర్యలపై రైతులకు వివరించారు.జహిరాబాద్ క్లస్టర్ ,వ్యవసాయ విస్తరణ అధికారి ప్రదీఫ్, కుమార్, శ్రీకాంత్ రైతులు మోహన్ గోపాల్ రెడ్డి ,విఠల్‌రెడ్డి ,రాజు ,సలీం, శంశుద్దీన్, శివకుమార్, అఫ్జల్ మియా , బాబు ,జగన్ సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చండీ హోమాలు

**ప్రజాపక్షం/ హత్నూర:** హత్నూర మండలం మధుర గ్రామ శివారులోని శ్రీశ్రీశ్రీ దత్తాత్రేయుని వార్షిక బ్రహోత్సవాల్లో భాగంగా గురువారం సభాపతి శర్మ ఆద్వర్యంలో వేద పండితులతో భక్తులచేచండీహోమాలు,రుద్రాభిషేకాలు, దత్త హోమాలు, వేద స్వస్తి మండప పూజలు ,రుద్రాభిషేకాలు నిర్వహించామని సభాపతి శర్మ తెలిపారు.

# గుర్తు తెలియని దుండగుల చోరీ



**ప్రజాపక్షం/శివ్వంపేట :** తాళం వేసిన ఇంట్లో గుర్తుతెలియని వ్యక్తులు చోరికి పాల్పడిన ఘటన శివ్వంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై మధుకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గోమారం గ్రామానికి చెందిన బొల్లారం పోచయ్య తన భార్యను ఈ నెల 10వ తేదిన సాయంత్రం ఇంటికి తాళం వేసి నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లాడు. అదేరోజు రాత్రి గుర్తుతెలియని దుండగులు తాళం పగలగొట్టి బీరువాలో ఉన్న 8 తులాల వెండి, పావుతులం బంగారు మాట్నీలు, రూ. 30వేల నగదు దోచుకెళ్లారు. 12వ తేది ఉదయం పక్కింటివారు చూసి పోచయ్యకు ఫోన్ చేసి డోర్ తాళం పగలగొట్టి ఉందని చెప్పగా బాధితులు ఇంటికి వచ్చి చూసేసరికి వస్తువులన్ని చిందరవందరగా ఉన్నాయన్నారు. బాధితుడు బొల్లారం పోచయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. క్లూస్ టీం వచ్చి వేలిముద్రలు, పలు ఆధారాలు సేకరించినట్టు తెలిపారు.

## నాగల్ గిద్ద పోలీసు అవుట్ పోస్ట్ సందర్శన

**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:** నాగల్ గిద్ద వద్ద పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్నటు వంటి పోలీస్ అవుట్ పోస్ట్‌ను జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ సందర్శించారు. అక్కడ విధులలో ఉన్నటువంటి సిబ్బందికి ఉండవలసిన కనీస వసతులను చెక్ చేయడం జరిగింది. అదే విధంగా నాగల్ గిద్ద పోలీసు స్టేషన్ నందు సిబ్బంది నివాసం ఉండటానికి ఏర్పాటు చేసిన బ్యాంక్స్ ను ఆయన తనిఖీ చేశారు.సిబ్బందికి కనీస వసతులు కల్పించాల్సిన భాద్యత ఎస్.హెచ్,.ఓ లదే అన్నారు. సిబ్బంది ఎవ్వరూ కూడా దూర ప్రాంతాల నుండి ప్రయాణాలు చేయకూడదని తమకు కేటాయించిన పోస్టింగ్ హెడ్ క్వార్టర్స్ నందు 24X7 అందుబాటులో ఉండాలని సూచించారు. అవుట్ పోస్ట్ నందు విధులు నిర్వహించే సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని వచ్చి పోయే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అన్నారు. ప్రభుత్వ నిషేదిత గంజాయి, గుట్కా, సిగరెట్లు మరే ఇతరములు అక్రమ రవాణా జరగడానికి వీలు లేదన్నారు. అనంతరం నారాయణ్ ఖేడ్ పోలీస్ స్టేషన్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ ఈ నెల 14 వ తేదిన జరగనున్న జాతీయ మెగా లోక్ ఆదాలత్ నందు సబ్ డివిజన్ నుండి వీలైనన్ని ఎక్కువ కేసులను రాజీ కుదించేలా చూడాలని యస్. హెచ్ ఓలకు సూచనలు చేశారు. నారాయణ ఖేడ్, సబ్ డివిజన్‌కు వచ్చిన ట్రైనీ ఎస్ ఐలతో మాట్లాడుతూ బెసిక్ ట్రైనింగ్ లో ప్రతి విషయాన్ని ప్రాక్టికల్‌గా దగ్గరి నుంచి చూసి నేర్చుకోవడానికి వీలుంటుందని ఏ కేసులో ఏ విధంగా ఇన్వెస్టిగేషన్ చేయాలని సీనియర్ అధికారులు నుండి ప్రత్యక్షంగా చూసి నేర్చుకోవచ్చునన్నారు.

## 14న కురుమల ఆత్మ గౌరవ భవన ప్రారంభోత్సవం

**ప్రజాపక్షం/ హత్నూర:** తెలంగాణ రాష్ట్ర దొడ్డి కొమురయ్య కురుమ సంఘం నూతన భవన ప్రారంభోత్సవానికి కురుమలు తరలిరావాలని జిల్లా ప్రదాన కార్యదర్శి దాసు గారి కిష్టయ్య పిలుపు నిచ్చారు. గురువారం హత్నూర మండలంలోని దౌల్తాబాద్ లో ఏర్పాటు చేసిన కురుమల సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 14న కోకాపేటలోన దొడ్డి కొమురయ్య కురుమ ఆత్మ గౌరవ నూతన భవనం ప్రారంభోత్సవ కార్యక్రమం ఉందన్నారు. ఈ ప్రారంభోత్సవానిక ముఖ్య అతిథులుగా హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ సిఎం రేవంత్‌రెడ్డి కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దిరామయ్యలు హాజరు కానున్నట్లు వారు తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాల కురుమల సంఘం నాయకులు పెద్దలు ఆత్మ గౌరవ భవన ప్రారంభోత్సవానికి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు శ్రీశైలం, గౌడిచెర్ల శ్రీశైలం, కడగోని పాండు ,తొగరు పల్లి శ్రీశైలం, కృష్ణ, కొన్యాల శ్రీశైలం, బక్క నారాయణ పాల్గొన్నారు.

## ఎల్ఐసి సహకారంతో ఆర్వో వాటర్ ప్లాంట్



**ప్రజాపక్షం/ హత్నూర:** హత్నూర మండలం నవాబుపేట గ్రామంలో ఎల్ఐసి సహకారంతో గ్రామస్థులకు ఆర్వో వాటర్ ప్లాంట్ త్రాగు నీరును అందజేయడం జరిగిందని ఎల్ఐసి పాలసీ ఏజెంట్ యాదగిరి పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ ప్రేమ డెవలప్మెంట్ ఆపీసర్ లవంగ శ్రీనివాస్ పాల్గొని ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఎల్ఐసి పాలసీ ఏజెంట్ యాదగిరి గ్రామస్తులతో 64 పాలసీలు తీసుకోవడం జరగిందని అందుకుగాను గ్రామాన్ని బీమా గ్రామంగా ప్రకటిస్తూ లక్ష రూపాయల నగదు ఏజెంట్ యాదగిరి సొంత నగదు లక్ష 30 వేలు కలుపుతూ , మొత్తం రెండు లక్షల 30 వేల రూపాయాలతో ఆర్వో వాటర్ ప్లాంట్ త్రాగునీరును గ్రామంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తనను కాపాడుకుంటూ కుటుంబానికి ఆసరాగా ఎల్ఐసి పనిచేస్తుందని ఎల్ఐసి పాలసీ ద్వారా తదితర ప్రయోజనాలను గ్రామస్థులకు వివరిస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మెదక్ ,ఎల్ఐసి బ్రాంచ్ అసిస్టెంట్ మేనేజర్ పూర్ణచందర్ రాజు, గ్రామ ప్రత్యేక అదికారి ఆరవింద్, కార్యదర్శి రాకేష్ కుమార్, తాజా మాజీ సర్పంచ్ లు మల్లేష్ శ్రీనివాస రెడ్డి శ్రీశైలం బుచ్చిరెడ్డి, నవీన్ గౌడ్, మాజీ ఎంపిటీసీ విట్టల్ రెడ్డి ,రమ్‌చందర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నిజమైన నేరస్తులకు శిక్ష పడాల్సిందే

**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:** వార్షిక తనిఖీలలో బాగంగా గురువారం నాడు సంగారెడ్డి డిఎస్పీ కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ సందర్శించారు. ఈసందర్బంగా ఆయన డిఎస్పీ కార్యాలయ ఆవరణ పరిశుభ్రత, కార్యాలయంలో రికార్డులను తనిఖీ చేశారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ఎస్.బి డబ్ల్యూ చేధనకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఎస్‌బి డబ్ల్యూ ఎగ్జిక్యూషన్ చేయాలన్నారు అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న కేసులను చెక్ చేస్తూ తగు సలహాలు సూచనలు చేశారు. డౌరీ డెత్ ఎస్సీ, వంటి సున్నిత కేసులను ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు నూతన చట్టాలను అనుసరిస్తూ క్రైమ్ సీన్ వీడియో గ్రఫీ చేయాలని నాణ్యమైన ఇన్వెస్టిగేషన్, చేస్తూ నిజమైన నేరస్తులకు న్యాయ స్థానం ముందు శిక్ష పడేలా చూడాలన్నారు. అదే విధంగా గ్రేవ్ కేసులలో ఇన్స్పెక్టర్లకు తగు సలహాలు సూచనలు చేస్తూ నాణ్యమైన ఇన్వెస్టీగేషన్ను త్వరితగతిన పూర్తిచేసే విధంగా యస్.హెచ్.ఓలకుగైడ్ చేయాలని డిఎస్పీకి సూచించారు. జిల్లా హెడ్ క్వార్టర్ కావడం వలన విఐపిల తాకిడి ఎక్కువగా ఉంటుందని ట్రాఫిక్ రెగులేషన్ ,ఎంపోర్స్ మెంట్ చేయాలని ,వెహికల్ చెకింగ్ నాకాబంది ,వంటి స్పెషల్ డ్రైవ్ చేపట్టి అనుమానిత వ్యక్తులను ఆదుపులోకి తీసుకోవడం ద్వారా వివిద రకాల నేరాలను నియంత్రించవచ్చునన్నారు. జిల్లాలో నిషేదిత గుట్కా, పాన్‌మసాలా ,సిగరెట్, అమ్మకాలు అక్రమ గ్యాస్ రీపిల్లింగ్, మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై ఉక్కు పాదల మోపాలన్నారు. జిల్లా సరిహద్దులలో హైవే లపై హై రెసల్యూషన్ సిసి కెమెరాలను ఏర్పాటు చేయించాలని ఆయన సూచించారు.

## క్రీడలలో గెలుపోటములు సహజం

**ప్రజాపక్షం/పాపన్నపేట:** గెలుపోటములు సహజమని, ఓడిన వారు కష్టపడి మళ్ళీ గెలవడానికి కృషి చేయాలని పాపన్నపేట పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ సూచించారు. మండల కేంద్రమైన పాపన్నపేటలో మూడు రోజులపాటు కొనసాగిన సీఎం కప్ క్రీడల ముగింపు సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. సీఎం కప్ మండల స్థాయి పోటీలలో మూడు రోజులపాటు కబడ్డీ వాలీబాల్, కోకో పోటీలకు సంబంధించి మొత్తం 70 టీములు పాల్గొన్నాయి. చివరి రోజు జరిగిన కోకో పోటీలలో మహిళా విభాగంలో మిన్పూర్ పంచాయతీ మొదటి స్థానం దక్కించుకోగా రెండవ స్థానం కుర్తివాడ, కైవసం చేసుకుంది. పురుషుల విభాగం లో కుర్తి వాడ ప్రథమ స్థానం కైవసం చేసుకోగా, రెండో స్థానాన్ని కొత్తపల్లి దక్కించుకుంది, ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీడీలు నరేష్ కుమార్, రమేష్, మహిపాల్, రాజేందర్, ప్రభాకర్, రూపేందర్, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప ఆలయ వార్షికోత్సవం



**ప్రజాపక్షం/పాపన్నపేట:** మండల కేంద్రమైన పాపన్నపేట లోని అయ్యప్ప ఆలయ నాలుగవ వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు.ఉదయం నుండే అయ్యప్ప స్వాములు ఆలయంలో వివిధ పూజలు నిర్వహించారు. గురు స్వామి జండా కృష్ణస్వామి, ఆలయ పూజారి దిగంబర్ శర్మ ఆధ్వర్యంలో మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం విశాత్ గుప్తా, అన్నదాన కార్యక్రమం నిర్వహించగా, ఆలయ ప్రాంగణంలో కందిపల్లికి చెందిన కన్నె స్వామి అశోక్, షామియా నాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ స్థలదాత ధర్మపురి శ్రీనివాస్ స్వామి, గురు స్వాములు రాజు, సుంకరి కృష్ణ, సంగమేశ్వర్, శేషురెడ్డి, సుగుణాకర్ తో పాటు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు సన్మానం



**ప్రజాపక్షం/పాపన్నపేట:** మండల పరిధిలోని రామతీర్థంలో ప్రభుత్వ పాఠశాలలో గత 14 సంవత్సరాలుగా పనిచేసే బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు, వకులు, గ్రామస్తులు గురువారం ఘనంగా సన్మానించారు. బదిలీపై వెళ్తున్న ప్రధానోపాధ్యాయులు భాగ్య, ఉపాధ్యాయులు నరేందర్, శోభ లకు శాలువలతో ఘనంగా సన్మానించి, విద్యార్థుల అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేసినందుకు వారిని అభినందించారు. అనంతరం యువజన సంఘం నాయకులు విద్యార్థులకు ప్లేట్లను అందజేశారు. నాయకులు బాబా గౌడ్, ఈశ్వరప్ప, షాహిద్ పా, యువకులు సంగెం యాకి, కృష్ణ, వెంకట్, సాయిలు, బాబు తదితరులు ఉన్నారు.

## నిలకడగా ఈర్యా నాయక్ ఆరోగ్యం

**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:** సంగారెడ్డి సెంట్రల్ జైల్లో లగచర్ల కేసులో నిందితుడి ఉన్న ఖైదీకి గుండె పోటు ఉందని వైద్యులు గుర్తించారు. ఖైదీ ఈర్యా నాయక్ కి అనారోగ్యంతో ఉండగా వైద్య పరీక్షలు చేస్తుండగా బయట పడట్టు వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఈర్యా నాయక్ ఆరోగ్య పరిస్థితిని ఆసుపత్రి సూపరెండెంట్ అనిల్ కుమార్‌ను ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఆరోగ్యం నిలకడగా ఉందని సెకండ్ ఓపినియన్ కోసం గాంధీ తరలిస్తామని చెప్పినట్లు ఎమ్మెల్యే తెలిపారు. గత నెల వికారాబాద్ జిల్లా లగచర్లలో కలెక్టర్ పై దాడి కేసులో రిమాండ్‌లో ఉన్న ఖైదీ ఈర్యా నాయక్ చెరసాలలో ఉన్నారు. ఎమ్మెల్యే వెంట కాసాల బుచ్చిరెడ్డి, మామిళ్ళ రాజేందర్ ,జైపాల్ రెడ్డి, ఆర్ .వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నివాళులు అర్పించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

ప్రజాపక్షం/దేవరుప్పుల: మండలంలోని రాంబోజీ గూడెం గ్రామం, ఎర్రకుంట తండాకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త ధరావత్ రాజ్యమ్మ మృతిచెందగా గురువారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి వెంట జీసీసీ మాజీ చైర్మన్ గాంధీ నాయక్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్‌రాంరెడ్డి, పార్టీ నాయకులు బస్వ మల్లేశ్‌గౌడ్, సోమసుందర్, మాజీ ఎంపీపీ ధరావత్ జ్యోతి నాయక్, మాజీ సర్పంచ్ బనోత్ నాయక్, తదితరులున్నారు.

# అద్భుత ప్రతిభ

ప్రజాపక్షం/దేవరుప్పుల: గ్రామీణ ప్రాంతాలలో ఉన్న క్రీడాకారులను వెలికి తీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం కప్ క్రీడల ముగింపు కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని శ్రీసాయి ప్రశాంతి విద్యానికేతన్ పాఠశాలలో నిర్వహించగా ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరవడం జరిగింది. వారి వెంట ఎంఆర్వో మహిపాల్‌రెడ్డి, ఎంపీడీవో లక్ష్మి నారాయణ, ఎంఈవో కళావతి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, పాఠశాల కరెస్పాండెంట్ పాండు, తదితరులున్నారు.

# రాష్ట్ర ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలి

ప్రజాపక్షం/జఫర్‌గడ్: ఎస్సీ వర్గీకరణ చేయాలని సుప్రీంకోర్ట్ తీర్పు ఇచ్చి 4 నెలలు గడిచినా వర్గీకరణ చేయకుండా కాలయాపన చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు పైస రాజశేఖర్ మాదిగ, ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు గద్దల కిషోర్ మాదిగ అన్నారు. గురువారం మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో ఎంఆర్‌పీఎస్, ఎమ్మెస్పీ మండల కమిటీలను ఎంఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు రడపాక ఆదాము ఆధ్వర్యంలో రాజశేఖర్, కిషోర్ హాజరై ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్గీకరణ సాధించుకోవాలంటే పోరాటం ఒక్కటే మార్గమన్నారు. అనంతరం ఎంఎస్పీ మండల అధ్యక్షులుగా ఇల్లందుల బాబుమాదిగ, అధికార ప్రతినిధిగా ఎర్ల కొముర్రయ్య మాదిగ, ఉపాధ్యక్షులుగా ఇల్లందుల యాకనాథం మాదిగ, ఇల్లందుల యాదగిరి మాదిగ, ప్రధాన కార్యదర్శిగా జోగు రత్నం మాదిగ, కార్యదర్శిగా రడపాక యాదగిరి మాదిగను, ఎంఆర్‌పీఎస్ మండల అధ్యక్షులుగా గాదెపాక మహేందర్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా దాట్ల అనిల్‌కుమార్ మాదిగ, ఉపాధ్యక్షులుగా దాట్ల శోభన్, గొట్టె శంకర్‌లను ఎన్నుకున్నారు. పార్టీ నాయకులు రవీందర్, ఉదయ్, సంపత్, సమ్మయ్య, మధు, ప్రణవ్, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

# భద్రత ప్రతీ ఒక్కరి బాధ్యత

ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : భద్రతతోనే ప్రమాదాల నివారణ సాధ్యమని భద్రత అనేది ప్రతి ఒక్కరి బాధ్యత అని సింగరేణి జనరల్ మేనేజర్ రాజేశ్వర్ రెడ్డి అన్నారు. భూపాలపల్లి ఏరియా కేటీకే 8 ఇన్‌క్లైన్‌లో 55వ వార్షిక భద్రతా పక్షోత్సవాలు నిర్వహించారు. పర్యావరణ మేనేజర్ సైదులుతో కలిసి జీఎం ఎ.రాజేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. జీఎం మాట్లాడుతూ, భద్రతా నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ఉద్యోగులకు భద్రతా ఆవశ్యకతపై అవగాహన కల్పించాలన్నారు. నియమాలను అనుసరించడంలో నిర్లక్ష్యం చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

# నేతకాని కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : నేతకాని కార్పొరేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఏర్పాటుచేయాలని నేతకాని మహర్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం రాజేష్ డిమాండ్ చేశారు. గురువారం హన్మకొండ జిల్లాలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో దుర్గం రాజేష్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం నేతకానిలకు పోడు భూములకు పట్టాలు ఇవ్వాలన్నారు. హైదరాబాద్‌లో నేతకాని ఆత్మ గౌరవ భవనం నిర్మాణం చేయాలన్నారు. నామినేటెడ్ పదవుల్లో నేతకానిలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. నేతకానిలకు రెండు ఎమ్మెల్సీ సీట్లు, ఒక రాజ్యసభ పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. త్వరలో హైదరాబాద్‌లో నేతకాని సింహగర్జన సభ జరుగుతుందని దానికి రాష్ట్ర నేతకాని కులస్తులందరూ హాజరుకావాలన్నారు. త్వరలోనే హన్మకొండ జిల్లా నేతకాని కమిటీ ఏర్పాటుచేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో స్టీరింగ్ కమిటీ చైర్మన్ దుర్గం నర్సయ్య, ఉపాధ్యక్షుడు కామెర ప్రకాష్, యువజన అధ్యక్షుడు అనపర్తి యువరాజు, కార్యదర్శి డీఎస్ నేత, హన్మకొండ జిల్లా ఇన్‌ఛార్జి బందారి చేరాలు, స్టేట్ యువజన వైస్ ప్రెసిడెంట్ బందారి సురేష్, జిల్లా నాయకుడు జనగాం సారయ్య, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు గోదెర రాజేష్, యూత్ సభ్యులు గొర్లె సుమన్, దుర్గం సుమన్, గొర్లె అన్వేష్, జనగాం పవన్ కల్యాణ్, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు సునార్కర్ రాంబాబు, జిల్లా నాయకుడు కుమ్మరి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆది ముక్తీశ్వర ఆలయంలో ధ్వజ స్తంభ పునఃప్రతిష్ఠ



ప్రజాపక్షం/కాళేశ్వరం: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన ఆది ముక్తీశ్వర ఆలయంలో గురువారం అచ్చలాపూర్ వేద పాఠశాల ప్రధాన అధ్యాపకులు దుద్దిళ్ళ మనోహర్ శర్మ అవధాని ఆధ్వర్యంలో ధ్వజ స్తంభ పునఃప్రతిష్ఠాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య అశ్విని నక్షత్ర యుక్త ధనుర్ లగ్న పుష్యరాశ సుముహూర్తంలో ఉదయం 8:26 గంటలకు ధ్వజ స్తంభ పునఃప్రతిష్ఠ కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతి పౌష్టిక హోమాలు, జయాదులు, బలి ప్రధానం, పూర్ణాహుతి, కుంభాభిషేకం, హారతి, మంత్రపుష్పం, ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు వితరణ గావించారు. అనంతరం ఆలయ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ మారుతి, పర్యవేక్షకులు బుర్రి శ్రీనివాస్, వేద పండితులు, ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి



ప్రజాపక్షం/పాలకుర్తి: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకుని తండాలను అభివృద్ధి చేసుకోవాలని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని దుబ్బతండా (ఎస్సీ) గ్రామంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడుతూ పేదల అభ్యున్నతికోసం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజాప్రభుత్వం ఏర్పడిందని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చి హామీలను అమలుచేస్తుందన్నారు. తండాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి కృతనిశ్చయంతో ఉన్నారన్నారు. రాబోయే స్థానిక సంస్థలను దృష్టిలో పెట్టుకుని కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ జెండాలను ఎగురవేయాలన్నారు. కార్యకర్తలందరికీ కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. తండాలలో ఉన్న సమస్యలను ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్‌పర్సన్ లావుడియ మంజుల భాస్కర్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస అధ్యక్షుడు గిరగాని కుమార స్వామి, నాయకులు ఎ రాఘవరావు, చిలువేరు కృష్ణమూర్తి, ఆదినారాయణ, శ్రీనివాస్, యాకాంతరావు, యాకూబ్, శ్రీనివాస్, కిషన్, రామ్‌ధన్‌పాల్గొన్నారు.

**సోమనాథుడి సన్నిధిలో ప్రత్యేక పూజలు**

పాలకుర్తిలోని స్వయంభు శ్రీసోమేశ్వర లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో గురువారం కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు పాడి పంటలు సమృద్ధిగా ఉండి సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం ఆమె మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు, మార్కెట్ డైరెక్టర్ ఎండీ నజీర్ బైపాస్ సర్జరీ చికిత్స పొంది ఇంటికి రావడంతో ఆయన ఇంటికెళ్లి ఆయనను పరామర్శించి మనోధైర్యం అందించారు.

# చోరీ కేసులో వ్యక్తి అరెస్టు

ప్రజాపక్షం/రఘునాథపల్లి: చోరీ కేసులో ఓ వ్యక్తిని అరెస్ట్ చేసి నగదు, బైక్ స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ దూదిమెట్ల నరేష్ యాదవ్ తెలిపారు. గురువారం ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, మాజీ జెడ్పీటీసీ మారు జోడు రాంబాబు ఇంట్లో గత నెల 18న చోరీ జరిగింది. దీంతో రాంబాబు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.ఈ క్రమంలో మండలంలోని వెంకటయ్యపాలెం టోల్‌గేట్ వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇదే కేసులో నిందితుడుగా ఉన్న నల్గొండ జిల్లా, కేతపల్లి మండలం కొత్తపేట గ్రామానికి చెందిన ఊర లింగయ్య అనుమానాస్పదంగా కనిపించాడు. దీంతో పోలీసులు ఆరా తీయగా రాంబాబు ఇంట్లో జరిగిన చోరీలో తాను ఉన్నట్లు చెప్పడంతో అతని వద్ద నుండి రూ.2500 నగదు, పల్సర్ బైక్, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకుని జ్యూడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. మిగతా నిందితులను త్వరలో పట్టుకుంటామని ఎస్ఐ తెలిపారు.

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ప్రజాపక్షం/జగదేవ్‌పూర్: మండల కేంద్రమైన జగదేవ్‌పూర్‌లో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలకు గురైన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందారు, ఈ సంఘటనకు సంబంధించి బాధిత కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తుర్కపల్లి మండలం గందమల్ల మధిర గ్రామమైన బీమరి గూడెంకు చెందిన పిట్టల వెంకటయ్య(50) అనే రైతు బుధవారం వ్యవసాయ సాగు అవసరమగు పర్టిలైజర్ కొనుగోలు కోసం జగదేవ్‌పూర్ వచ్చినట్లు వారు పేర్కొన్నారు. మధ్యాహ్నం సాగు నిమిత్తం మందులు తీసుకోని ఇంటికి తిరుగు ప్రయాణంలో జగదేవ్‌పూర్‌లో రొడ్డు దాటుతున్న క్రమంలో భువనగిరి వైపునుండి అతివేగంగా వచ్చిన ట్రక్కు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రగాయాలైన ఆ రైతును అక్కడున్న కొందరు 108 ద్వారా గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స నిర్వహించిన అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం నగరంలోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందినట్లు వారు తెలిపారు. గురువారం బాధితుల పిర్యాధు మేరకు జగదేవ్‌పూర్ ఎస్ఐ చంద్ర మోహన్ కేసు నమోదు చేసుకోని బీహార్‌కు చెందిన ట్రక్కు డ్రైవర్ కన్నయ్యరామ్‌ను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.

# మూడు నెలలకోసారి వైద్య పరీక్షలు తప్పనిసరి

ప్రజాపక్షం/హుస్నాబాద్ : మున్సిపల్ పారిశుధ్యకార్మికుల ప్రతి మూడు నెల్ల కోసారి తప్పకుండ కంటి వైద్య పరీక్షలు చేయించుకోవాలని హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత వెంకన్న కార్మికులకు సూచించారు. గురువారం సిద్దిపేట జిల్లాకు చెందిన మమత కంటి హాస్పిటల్ వారిచే ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసి కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు ఈ లాంటి ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినప్పుడు విధిగా అన్ని పరీక్షలు చేయించుకుంటే మన ఆరోగ్య సంబందిచిన వివరాలు తెలుస్తాయని వాటి వల్ల మనం ముందు జాగ్రత్తలు తీసుకుని ఏలాంటి ఇబ్బందులు రాకుండ చూసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, బొజ్జహరీష్, వాల సుప్రజా, సానిటరీ ఇన్సిపెక్టర్‌బాలెల్లం , వైద్యాధికారి డాక్టర్ మమతరెడ్డి, శ్రీకాంత్, సాయి, భాస్కర్‌గౌడు, వనమహోత్సవ సూపర్‌వైజర్ శంకర్,సిబ్బంది సారయ్య, ప్రభకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల ఇంటింటి సర్వే పరిశీలన



ప్రజాపక్షం/హసన్ పర్తి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ఇంటింటి సర్వేను గురువారం పెంబర్తి గ్రామంలో ఎంపిడిఓ జె ప్రవీణ్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భనలో భాగంగా ఎంపీడీవో తో పాటు ఎంపీ ఓ కే కరుణాకర్ రెడ్డి, హౌసింగ్ డి ఈ సిద్ధార్థ నాయక్, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ చైర్మన్, ప్రత్యేక అధికారి నాగవల్లి శ్రీనివాస్, కమిటీ సభ్యులు జోర్క పూల, తాళ్ల పెల్లి రమాదేవిరమేష్, గోపాల్, కొయ్యడ సునీల్, సారం సుధాకర్, పంచాయతీ కార్యదర్శి పరకాల హేమలత, కారోబార్ చాతల సదానందం గ్రామస్తులు పాల్గొన్నారు.

# 14న మెగా లోక్‌అదాలత్

ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ : ఈ నెల 14న జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షి దారులు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ వరంగల్ పోలీస్ కమిషనర్ కిషోర్ ఝాతెలి పారు. సీపీ మాట్లాడుతూ రాజీ పడదగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ త గాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ మొదలగు కేసుల్లో కక్షిదారులు రాజీ పడే అవకాశం ఉంటుందని తెలిపారు. రాజీయే రాజ మార్గమన్నారు.

## దొంగతనం కేసులో నిందితుని రిమాండ్



ప్రజాపక్షం/మహాదేవపూర్:దొంగతనం కేసులో నిందితున్ని అరెస్టు చేసి రిమాండ్ కు పంపించినట్లు ఎస్సై పవన్ కుమార్ తెలిపారు.మండలకేంద్రంలోని పోచమ్మ వాడకు చెందిన అడప లక్ష్మి నారాయణ ఇంట్లో వంటగ్యాస్ సిలిండర్లు దొంతనం జరిగాయని ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు మండలకేంద్రానికి చెందిన నిందితుడుగా గుర్తించి విచారించగా దొంగతనం చేసినట్లు ఒప్పుకోవడంతో నిందితుని వద్దనుండి ఆరు గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకుని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై పవన్ కుమార్ వివరించారు.

## టెన్త్ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి

### జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి: పదవ తరగతి విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్‌తో కలిసి కలెక్టర్ అన్ని మండలాల ఎంఈవోలు, వసతి గృహాల వార్డెన్‌లు, ప్రధానోపాధ్యాయులతో కలిసి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 14న రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 40శాతం డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపు కార్యక్రమాన్నిజిల్లాలోని విద్యాసంస్థలలో పండుగ వాతా వరణంలో నిర్వ హించనున్నట్లు తెలిపారు. జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలల విద్యార్థులు వారి తల్లి దండ్రులతోకలిసిభోజనంచేస్తారని,ముందస్తు ఆహ్వానాలు పంపాలన్నారు. జిల్లా విద్యాధికారి రమేష్, బీసీ వెల్ఫేర్ అధికారి రవీందర్, సంక్షేమ పాఠశాలల అధికారి విక్రమ్, ట్రైబల్, బీసీ, సంక్షేమ, మైనార్టీ పాఠశాలల ప్రిన్సిపల్స్, వసతి గృహాలవార్డెన్లు,ఎంఈవోలు,హెడ్‌మాస్టర్లున్నారు.

## విజేతలకు సర్టిఫికెట్లు అందజేత

ప్రజాపక్షం/నెక్కొండ: గత రెండు రోజులుగా సీఎం కప్ క్రీడల నిర్వహించిన అధికారులు, ముఖ్య మంత్రికప్ విజేతలకు నెక్కొండ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి గురువారం విజేతలకు సర్టిఫికెట్లు అందజేశారు. స్థానిక విద్యోదయ హై స్కూల్ లో ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి ముఖ్యమంత్రి కప్ పోటీలలో ఎంపికైన విద్యార్థులకు సర్టిఫికెట్లు అం దజేశారు. నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, మండల ప్రత్యేక అధికారి కే.అనురాధ, మండల తహసిల్దార్ వేముల రాజకుమార్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, విద్యోదయ హై స్కూల్ కరస్పాండెంట్ చల్ల నాగార్జునరెడ్డి, పీఈటీలు, ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

# ఆయురారోగ్యాలతో ప్రజలు ఉండాలి



ప్రజాపక్షం/కాటారం;తెలంగాణ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని రాష్ట్ర ఐటి పరిశ్రమలు,శాసనాసభా వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు.గురువారం మండలంలోని ధన్వాడ గ్రామంలో దత్తాత్రేయ స్వామి దేవాలయంలో దత్త నవరాత్రి ఉత్సవాల్లో సతీసమేతంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు,స్వామి వారి ఉత్సవ విగ్రహానికి పంచామృతాలు పండ్ల రసాలతో వేదమంత్రాల మధ్య అభిషేకాలు నిర్వహించారు. దేవాలయ ప్రాంగణంలో నిర్వహించిన లక్ష్మి గణపతి దత్తహోమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మంత్రి దంపతులకు తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు.అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరారు.దత్తాత్రేయ స్వామి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపై ఎల్లప్పుడు ఉండాలని కోరారు.

## పోలింగ్ కేంద్రాల ఏర్పాటులో అభ్యంతరాలుంటే చెప్పండి



ప్రజాపక్షం/మహాదేవపూర్: పంచాయితీ ఎన్నికల్ల భాగంగా మండలంలో గుర్తించిన పోలింగ్ కేంద్రాల ఏర్పాటులో ఏమైనా అభ్యంతరాలు ఉంటే లిఖిత పూర్వకంగా తెలపాలని ఎంపిడిఓ వెకటేశ్వర్లు సూచించారు. గురువారం మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల మండలాధ్యక్షులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 18 గ్రామ పంచాయితీలలో ఎన్నికల నిర్వహణకు పోలింగ్ కేంద్రాలను గుర్తించామని అన్నారు.ఆయ గ్రామ పంచాయితీలలో 25232 ఓటర్లు ఉన్నారని ఒక్కో వార్డుకు ఓ పోలింగ్ కేంద్రంగా 162 పోలింగ్ ఏంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.పోలింగ్ కేంద్రాలపై ఎమైనా అభ్యంతరాలు ఉంటే తెలపాలని ఈ నెల 12తెదీ వరకు లిఖిత పూర్వకంగా తెలపాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్బర్ ఖాన్,బీజేపి మండల అధ్యక్షుడు ఆకుల శ్రీధర్,బిఆరెస్ యువజన అధ్యక్షుడు అలీం ఖాన్ పాల్గొన్నారు.

# మత్తు పదార్ధాల నిరోధంపై అవగాహన




ప్రజాపక్షం/హసన్‌పర్తి : వరంగల్ కమిషనరేట్ లోని కేయు పోలీస్ స్టేషన్ పరిధిలో మత్తు పదార్థాల పైన యువత తప్పుతోవ పట్టకుండా కేయూ పరిధిలో ఉండే ఎస్వీఎస్ కళాశాలలో, జాగృతి బృందావనంలోని 200 మంది విద్యార్థులు సమక్షంలో నార్కోటిక్స్, సైబర్ నేరాల గురించి తెలియజేశారు. నార్కోటిక్స్, సైబర్ నేరాలవల్ల ఎన్ని అనర్ధాలకు దారితీస్తుందో వివరించారు. కేయు సర్కిల్ ఇన్స్పెక్టర్ రవికుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్సై,కానిస్టేబుల్ పాల్గొన్నారు. అవగాహన సదస్సులో సైబర్ నేరాల పట్ల యువత చెడు మార్గాలకు డ్రగ్స్ ఇతర వ్యసనాలకు బానిస కాకుండా ముందు జాగ్రత్తగా వారికి తల్లిదండ్రులకు సమక్షంలో కార్యక్రమాలు జరపడం జరుగుతున్నాయని ఈ సందర్భంగా వారు తెలిపారు.

## 61 పాఠశాలల్లో డైట్

ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లిప్రతినిధి : ఈ నెల 14న అన్ని సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్, కెజిబివి పాఠశాలల్లో నూతన డైట్ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం క్యాంపు కార్యాలయం నుండి 14న నూతన డైట్ కార్యక్రమం ప్రారంబించనున్నందున వసతి గృహాల సంక్షేమ అధికారులు, రెసిడెన్షియల్, కెజిబివి పాఠశాలల ప్రత్యేక అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ, కెజిబివి, రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులకు డైట్ చార్జీలు పెంచిన నేపథ్యంలో ఈ నెల 14న జిల్లాలోని 61 పాఠశాలల్లో నూతన డైట్ కార్యక్రమాన్ని ప్రారంభించాలన్న ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. విద్యార్థుల తల్లులను ఈ కార్యక్రమానికి ఆహ్వానించి వారి సమక్షంలో వేడుకలను ప్రత్యేకంగా నిర్వహించాలన్నారు. ప్రజా ప్రతినిధులను ప్రత్యేక ఆహ్వానితులుగా ఆహ్వానించాలని సూచించారు.డిఈఓ రాజేందర్, ఎస్సీ, బీసీ, ఎస్టీసంక్షేమఅధికారులుసునీత, శైలజ, పోశం, తదితరులు పాల్గొన్నారు.

## ఉర్దూ జర్నలిస్ట్‌లకు అక్రిడిటేషన్ కమిటీలలో స్థానం కల్పించాలి



ప్రజాపక్షం/జనగామ టౌన్: తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మహ్మద్ సుజాద్దీన్ ఇఫ్తేకారి ఆదేశాల మేరకు యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జమాల్ షరీఫ్ అధ్యక్షతన జిల్లా అధ్యక్షులు అబిద్ ఫైసల్, ప్రధాన కార్యదర్శి సెక్రటరీ మహ్మద్ ఎజాజ్ ఉద్దీన్, తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా యూనియన్ బృందం గురువారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషాషేక్‌ని కలిసి ఉర్దూ జర్నలిస్ట్‌లకు అక్రిడేషన్ కమిటీలలో స్థానం కల్పించాలి కోరుతూ మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జనగామ కార్యదర్శి మహ్మద్ జహీరుద్దీన్ అజీమ్, నూరుద్దీన్, మహ్మద్ సిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ




ప్రజాపక్షం/జనగామ టౌన్: లయన్స్‌క్లబ్ జనగామ బి బాయిజ్ సభ్యుడు యాంసాని రోషన్‌సంధ్య దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా పట్టణంలోని ప్రెస్టెన్ ప్రాంగణం వద్ద అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు డా. డి శివశవంకర్, క్లబ్ సభ్యులు కన్న శ్రీనివాస్, ఎల్ కిషోర్, బాలకృష్ణ, కె అనిల్, ప్రణిత, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు కుటుంబానికి రాజయ్య పరామర్శ



ప్రజాపక్షం/జనగామ టౌన్: జనగామ పట్టణానికి చెందిన 6టీవీ రిపోర్టర్ తిప్పారపు ఉపేందర్‌ను స్టేషన్‌ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య పరామర్శించారు. ఇటీవల ఉపేందర్ తండ్రి తిప్పారపు చంద్రయ్య మృతిచెందగా ఆయనకు రాజయ్య నివాళులు అర్పించారు. ఉపేందర్ కుటుంబ సభ్యులతో మాట్లాడి అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు ఉడుగుల కిష్టయ్య, మల్లిగారి రాజు, ఉడుగుల భాగ్య, ఉడుగుల నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.

## త్రోబాల్ పోటీల్లో మెరిసిన భాగ్య

ప్రజాపక్షం/గూడూరు: అంగవైకల్యం దేనికీ అడ్డం కాదని నిరూపించింది గూడూరు మండలానికి చెందిన భాగ్య. అంతర్జాతీయపారాత్రోబాల్ పోటీలో స్వర్ణ పతకం సాధించింది. ఆమెనుబిఆర్‌ఎస్ సత్కరించింది.మండల కార్యదర్శినూకల సురేందర్, సీనియర్ నాయకులు కటార్సింగ్, టౌన్ అధ్యక్షులు చిదురు వెంకన్న, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి రహీంపాషా, మాజీటౌన్ అధ్యక్షులు ఎదునూరి వెంకన్న, సొసైటి డైరెక్టర్ ఎడ్ల రమేష్, బొంత రామన్న, కుమార్, సురేష్ పాల్గొన్నారు.